క్లుప్తంగా

మెస్‌లో ఆహార నాణ్యత పరిశీలన



ఆహార నాణ్యతపై విద్యార్థులతో మాట్లాడుతున్న చీఫ్ వార్డెన్ హరినాథ్

విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలల మెస్‌లో ఆహార నాణ్యతను చీఫ్ వార్డెన్ ఆచార్య ఎస్.హరినాథ్ స్వయంగా పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం మెస్‌కు వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న భోజనం రుచి, నాణ్యతను నేరుగా చూశారు. విద్యార్థులతో ఆయన మాట్లాడి వారి అభిప్రాయాలు, సూచనలు తీసుకున్నారు. విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక మెనూ తయారు చేసి విద్యార్థులకు అందించడంపై వారు సంతోషం వ్యక్తం చేశారు. భోజన నాణ్యతలో ఎంతో మార్పు వచ్చిందని విద్యార్థులు చెప్పారు.

ఆరుగురికి ప్రశంసా పత్రాలు

మద్దిలపాలెం: మహారాణిపేటలోని జిల్లా మలేరియా కార్యాలయంలో మలేరియా అధికారి తులసీరాజ్ గురువారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఆరుగురికి ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి నగేష్ పట్నాయక్, నాగ శ్రీను, శేషుబాబు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

కనుల పండువగా దేవమాత మోక్షారోపణ ఉత్సవాలు

కంచరపాలెం: జ్ఞానాపురంలో గురువారం దేవమాత మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. అనేక మంది విశ్వాసులు పునీత పేతురు ప్రధాన దేవాలయానికి తరలివచ్చారు. పారిస్ పాస్టిల్ కౌన్సిల్(పీపీసీ) ఆధ్వర్యంలో ప్రధాన వీధుల్లో స్థానిక అసోసియేషన్లు ప్రదర్శించిన వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి.

జేఆర్ నగర్‌లో అంధకారం



జేఆర్ నగర్ కాలనీలో చీకట్లు

మద్దిలపాలెం: జీవీఎంసీ 15వ వార్డులోని జేఆర్ నగర్ కాలనీ, పాత వెంకోజీపాలెంలో ప్రాంతాల్లో తరుచూ విద్యుత్ కోతలతో అంధకారం నెలకొంటోందని కాలనీ వాసులు చెబుతున్నారు. అనధికారికంగా విద్యుత్ కోతలు విధించడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హెచ్‌బీ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలోని ఈ ప్రాంతాల్లో విద్యుత్ కోతలతో నివాసులు సతమతమవుతున్నారు. హెచ్‌బీ కాలనీలోని విద్యుత్ కార్యాలయంలో తాము సంప్రదిస్తే.. జేఆర్ నగర్ కాలనీ మద్దిలపాలెం సబ్ స్టేషన్ పరిధిలోదని అంటున్నారే తప్పా సమస్య పరిష్కారానికి మార్గం చూపడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

యథేచ్ఛగా మాంసం విక్రయాలు



వెంకోజీపాలెం సిగ్నల్ పాయింట్ వద్ద చికెన్ షాప్‌లో విక్రయిస్తున్న మాంసం

మద్దిలపాలెం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాంసం విక్రయాల నిషేధం అమల్లో ఉంది. అయితే కొందరు మాంసం వ్యాపారులు తమకేం పట్టనట్టుగా జెండా పండగ రోజున యథేచ్ఛగా విక్రయించారు. 15వ వార్డులో వెంకోజీపాలెం సిగ్నల్ పాయింట్‌కు ఎదురుగా ఉన్న ఓ చికెన్ షాప్‌లో గురువారం ఉదయం నుంచి మాంసం విక్రయాలు సాగించారు. దీనిపై స్థానికులు మండిపడ్డారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

తూర్పు నియోజకవర్గంలో గురువారం 78వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జాతీయ జెండాలు ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల త్యాగనిరతిని మననం చేసుకున్నారు.



విమ్స్‌లో జెండా వందనం చేస్తున్న డైరెక్టర్ డాక్టర్ రాంబాబు





విశాఖ కేంద్ర కారాగారంలో జెండా వందనం చేస్తున్న సూపరింటెండెంట్ కిశోర్, అధికారులు సిబ్బంది



ముడసర్లోవ వాకర్స్ క్లబ్ వద్ద జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొన్న మేయర్ గొలగాని హరివెంకటకుమారి



విశాఖ వ్యాలీ స్కూల్‌లో జెండా ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న ప్రిన్సిపాల్ ఈశ్వరి ప్రభాకర్



మద్దిలపాలెంలో జెండా వందనం చేస్తున్న సబ్‌యూనిట్ అధికారి నగేష్ పట్నాయక్



ఇసుకతోట ప్రాథమిక పాఠశాల వద్ద స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఉపాధ్యాయులు



కేఆర్‌ఎం కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మొల్లి అప్పారావు



ఆరిలోవ పోలీస్ స్టేషన్ వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ గోవిందరావు, విద్యార్థులు



100 మీటర్ల జాతీయ జెండా ప్రదర్శనను ప్రారంభిస్తున్న పల్లా దుర్గారావు



22వ వార్డులో జెండా ఎగరేస్తున్న పీతల గోవింద్



జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు, అధికారులు



కృష్ణా డిగ్రీ కళాశాలలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న ప్రిన్సిపాల్ విజయబాబు



కృష్ణా జూనియర్ కాలేజీలో విద్యార్థుల విన్యాసాలు



మొక్కలతో ఆకాశవాణి సిబ్బంది



స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొన్న మేయర్ హరివెంకటకుమారి, లిల్లీ వైట్స్ క్లబ్ ప్రతినిధులు

ఆరిలోవ: విశాఖ కేంద్ర కారాగారంలోని పరేడ్ గ్రౌండ్‌లో జైల్ సూపరింటెండెంట్ ఎస్.కిశోర్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. సిబ్బంది చేసిన కవాతు అధికారులను ఆకట్టుకుంది. అనంతరం జైల్‌లో లోపల ఖైదీలకు స్వీట్లు పంచారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల గురించి అధికారులు వివరించారు. కార్యక్రమంలో అదనపు సూపరింటెండెంట్ ఎం.వెంకటేశ్వరరావు, డిప్యూటీ సూపరింటెండెంట్లు రామచంద్రరావు, కమలాకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

- విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) ఆవరణలో డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు జెండా ఆవిష్కరించారు. ఈ ఏడాది రోగులకు ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బందికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి గౌరవించారు. రాంబాబు మాట్లాడుతూ విమ్స్‌లో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్‌ఎంవోలు, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.
- ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ జి.గోవిందరావు ఎస్‌ఐలు కృష్ణ, నర్సింహమూర్తి, సిబ్బందితో కలిసి జెండా ఆవిష్కరించారు. పాఠశాల పిల్లలకు స్వీట్లు పంచారు. ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో సూపరింటెండెంట్ వీరయ్య, ప్రభుత్వ బాలికల గృహంలో సూపరింటెండెంట్ సునీత జెండా ఆవిష్కరించారు.
- విశాఖ వ్యాలీ స్కూల్‌లో ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన కవాతు ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులను ఆకట్టుకుంది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి సాధించిన సాతంత్ర్యాన్ని కాపాడుకునే బాధ్యత నేటి యవతరానిదేనన్నారు.
- ఆరిలోవ తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూల్, పెదగదిలి, తోటగరువు, సంతపాలెం, పైనాపిల్ కాలనీ, శ్రీకృష్ణాపురం, రామకృష్ణాపురం, దీనదయాల్‌పురం, ఆపరేషన్ కాలనీ, భగత్‌సింగ్‌నగర్, అంబేడ్కర్‌నగర్, గాంధీనగర్, ఎస్.ఐ.జి.నగర్, ఇందిరానగర్, సంజీవినగర్, జోడుగుళ్లపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవం గురించి వివరించారు.
- ముడసర్లోవ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముడసర్లోవ వద్ద జెండా పండగ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, 13వ వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత జెండా ఆవిష్కరించారు. క్లబ్ ఆధ్వర్యంలో వాకర్స్ నిర్వహించిన పలు రకాల పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.
- విశాలాక్షినగర్‌లో రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ పెద్దలు సత్తి నాగేశ్వరరెడ్డి, సిహెంద్రిరావు తదితరులు జెండా ఆవిష్కరించారు. సీనియర్ పెన్షనర్లను సత్కరించి మెమొంటోలు అందజేశారు.
- ఆరిలోవ కాలనీ ముత్యమాంబ ఆలయం వద్ద దివ్యాంగుల హక్కుల ఫోరం ఆధ్వర్యంలో దివ్యాంగులు సురేష్ మీనన్, తిరుపతి, ఆరుణ, జ్యోతి తదితరులు జెండా ఆవిష్కరించారు.
- సీపీఐ ఆరిలోవ జోన్ ఆధ్వర్యంలో జెండా ఆవ్కిరించి, పిల్లలకు స్వీట్లు పంచారు. సీపీఐ నాయకుడు ఎస్.ఎ.రెహమాన్ స్వాతంత్ర్య యోధుల గురించి పిల్లలకు వివరించారు.

వాడవాడలా వేడుకలు

మద్దిలపాలెం: ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి భావాలు పెంపొందాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నగేష్ పట్నాయక్ అన్నారు. మద్దిలపాలెంలోని సబ్ యూనిట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఎంపీహెచ్‌ఈవో శేషుబాబు, సూపర్‌వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

- మద్దిలపాలెం డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎన్‌సీసీ అధికారి బి.సన్యాసిరావు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.
- డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు జాతీయ జెండాను ఎగురవేశారు.
- పిఠాపురం కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు స్థానిక పార్కులో సీనియర్ సిటిజన్లను ఘనంగా సత్కరించారు.
- ఇసుకతోట జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో ముఖ్య అతిథి మండల విద్యా శాఖాధికారి బాలామణి, సీఆర్‌ఎంటీ ఎస్.రాధా జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు స్వాతంత్ర్య సమర యోధుల గురించి వివరించి, మిఠాయిలు పంచారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్ ఎన్.మాధవి, వైస్ చైర్‌పర్సన్ ఆర్.వెంకటలక్ష్మి, హెచ్‌ఎం అనుపమ, కొండ, లక్ష్మి, సంతోషి, అంగన్‌వాడీ టీచర్ ఇ.దేవి పాల్గొన్నారు.
- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హెచ్‌బీ కాలనీ లాస్ట్ బస్టాప్ వద్ద జాతీయ జెండాను సీపీఐ నాయకుడు పడాల గోవింగ్ ఆవిష్కరించారు. ఎస్.మధురెడ్డి, బాలు, రావి అశోక్, మణికంఠ, హరీష్, రమణ పాల్గొన్నారు.
- 16వ వార్డు కేఆర్‌ఎం కాలనీలో వరసిద్ధి వినాయక శ్రీ కోదండ రామ సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను సంఘ గౌరవ అధ్యక్షుడు మొల్లి అప్పారావు ఆవిష్కరించారు. వేడుకల్లో సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

100 మీటర్ల జెండా ప్రదర్శన

బీచ్‌రోడ్డు: జీవీఎంసీ 28వ వార్డు రామ్‌నగర్‌లో నజారెనె అకాడమీ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శించారు. కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావు ప్రారంభించారు. అనంతరం అకాడమీ ఆవరణలో జాతీయ జెండాను ఎగరవేశారు.

- 22వ వార్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జాతీయ జెండాను వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్ ఎగరవేశారు. చిన్నారులకు స్వీట్లు పంచారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆకాశవాణిలో ప్లాంటేషన్..

సిరిపురంలోని ఆకాశవాణి ప్రాంగణంలో విశాఖపట్నం కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ సి.సుబ్బారావు జాతీయ జెండాను ఎగరవేసి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు అమ్మ పేరున ఒక మొక్క నాటుదాం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. విభాగాధిపతి బేతా రామసూర్య ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

- చినవాల్తేర్ లిల్లీ వైట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ముఖ్య అతిథిగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి దంపతులు పాల్గొన్నారు. ఎందరో త్యాగధనుల ప్రతిఫలమే నేటి స్వాతంత్ర్యమని మేయర్ అన్నారు. లిల్లీ వైట్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొట్ట వేణు, సెక్రటరీ ఒమ్మి అనిల్, మాజీ మేయర్ రాజాన రమణి, లీడర్ రమణ మూర్తి, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో కార్యాలయంలో..

మహారాణిపేట: రేసవానిపాలెంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆవిష్కరించారు. ముఖ్య అతిథి వైద్య ఆరోగ్య శాఖ రాష్ట్ర అధికారి బి.వి.రావు జెండా వందనం చేశారు. జిల్లా మీడియా విస్తరణాధికారి ఎం.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్రగామిగా ఏయూను నిలపడమే లక్ష్యం



ప్రసంగిస్తున్న ఏయూ వీసీ శశిభూషణరావు

విశాఖ సిటీ: విద్యా రంగంలో అగ్రగామి, లీడర్‌గా ఆంధ్రా యూనివర్సిటీని నిలపడమే లక్ష్యంగా సమష్టిగా పనిచేస్తామని వీసీ ఆచార్య జి.శశిభూషణరావు పేర్కొన్నారు. ఏయూలో స్వాతంత్ర్య దిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, వ్యవస్థాపక ఉపకులపతి ఆచార్య కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ విద్యార్థుల నుంచి వచ్చే ప్రతి ఆలోచన ఎంతో విలువైనదని, ఆవిష్కరణలకు సంపూర్ణ ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యతో పాటు విద్యార్థులను అన్ని రంగాల్లో నిపుణులుగా తీర్చిదిద్దడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ, క్రీడలు, జాతీయ సేవా పథకంలో అత్యుత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.కిషోర్‌బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఎ.నరసింహారావు, ఎం.వి.ఆర్.రాజు, కె.సీతామాణిక్యం, జి.గిరిజాశంకర్, ఆర్.పద్మశ్రీ, దూర విద్యా కేంద్రం సంచాలకుడు ఆచార్య ఎస్.విజయ్‌మోహన్, డీన్‌లు, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ



విద్యార్థులకు బ్యాగులు అందిస్తున్న నాయకులు

బీచ్‌రోడ్డు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం బీజేపీ 21వ వార్డు నాయకుడు మహ్మద్ గౌస్ ఆధ్వర్యంలో చినవాల్తేరు మహ్మదీయ మసీదు ప్రాంగణంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, స్వీట్లు పంచిపెట్టారు. బీజేపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అశువులు భాసిన అమరవీరులకు నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్ బాద్రున్నిసా గౌస్, జనసేన నాయకురాలు జి.నందిత, బీజేపీ నాయకులు దానేష్, దామోదర్ యాదవ్, మురళీ మోహన్‌రాజు, ఎల్.శ్రీరామ్ ప్రసాద్, జగదీష్, రామకృష్ణ, ఆకుల శ్రీనివాస్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రావణలక్ష్మి పూజలు



విశేష హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

దాబాగార్డెన్స్: బురుజుపేట కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో 11వ రోజు గురువారం శ్రావణలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. వేద మంత్రాలు, నాదస్వర సుస్వరాల మధ్య ఉదయం 8.10 గంటలకు పూజలు ప్రారంభించారు. పలువురు ఉభయదాతలు, ఆలయ ఈవో పి.శ్రీనివాసులరెడ్డి, ఏఈవో వెంపలి రాంబాబు, వేద పండితులు, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మి వ్రతం

కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో రెండో శుక్రవారాన్ని పురస్కరించుకుని వరలక్ష్మి వ్రతం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, 9.30 నుంచి 10.30 గంటల వరకు రెండు విడతలుగా సామూహిక కుంకుమ పూజలు, శ్రీలక్ష్మి హోమం నిర్వహించనున్నారు. శ్రావణలక్ష్మి ప్రత్యేక సామూహిక పూజలో పాల్గొనే భక్తులకు అవసరమయ్యే పూజా ద్రవ్యాలు దేవస్థానమే సమకూర్చుతుంది. విశిష్ట సామూహిక కుంకుమ పూజలో పాల్గొనే దంపతులు రూ.400 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలి.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

మద్దిలపాలెం: ఏపీఈపీడీసీఎల్ జోన్-1 పరిధిలోని కైలాసమెట్ట ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయ కలగనుందని ఈఈ బి.సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జగపతి ప్లాజా, వరుణ్ బజాజ్, లైఫ్‌స్టైల్, లోటస్ హాస్పిటల్, వాల్తేరు అప్‌ల్యాండ్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

మిలీనియంలో రక్తదాన శిబిరం



రక్తదానం చేసిన యువతకు సర్టిఫికెట్లు అందజేస్తున్న శ్రీధర్‌రెడ్డి

సీతమ్మధార: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ద్వారకానగర్ మొదటి లైన్‌లోని మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. మిలీనియం సంస్థ, విశాఖ బ్లడ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సంస్థ సీఈవో జి.శ్రీధర్‌రెడ్డి, సెంట్రల్ మేనేజర్ వారాడ రవికుమార్, పీడీ డి.రామ్ రవిశంకర్, డాక్టర్ ప్రవల్లిక (విశాఖ బ్లడ్ సెంటర్), చిన్నారి కాజలి, సిబ్బంది పాల్గొన్నారు.

వర్కింగ్ ఉమెన్ హాస్టల్ చుట్టూ పిచ్చి మొక్కలు



హాస్టల్ ఆవరణలో పిచ్చి మొక్కలు

ఆరిలోవ: పైనాపిల్ కాలనీలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ఆవరణ పిచ్చి మొక్కలతో నిండిపోయింది. ఇక్కడ జిల్లా మహిళా ప్రాంగణంలో ఆవరణలో కొన్నేళ్ల కిందట వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మించారు. నగరంలో ఎక్కడైనా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఉద్యోగం చేసుకొనే ఒంటరి మహిళలు కొంత అద్దె చెల్లించుకొని ఇక్కడ ఉండడానికి వీలుగా దీనిని నిర్మించారు. ప్రస్తుతం వర్కింగ్ ఉమెన్స్ ఎవరూ ఇక్కడ ఉండటం లేదు. దీంతో ప్రస్తుతం ఇందులో స్వధార్ గృహం నిర్వహిస్తున్నారు. పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో విషసర్పాలు సంచరిస్తున్నాయి. అధికారులు స్పందించి పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రపరచాలని పలువురు కోరుతున్నారు.

రైతుబజార్‌కు శ్రావణ కళ



ఎంవీపీ రైతుబజార్‌లో పూల దుకాణాల వద్ద మహిళల సందడి



రైతుబజార్‌లో కొబ్బరికాయలు, అరటి పళ్లు కొంటున్న వినియోగదారులు

ఆరిలోవ: శ్రావణ మాసం రెండో శుక్రవారం పూజలకు భక్తులకు సిద్ధమయ్యారు. రైతుబజార్లు, మార్కెట్లు గురువారం కళకళలాడాయి. ఎంవీపీ రైతుబజార్ మహిళలతో సందడిగా మారింది. వివిధ రకాల పూలు, పండ్లు, కొబ్బరికాయలకు బాగా గిరాకీ పెరిగింది. దేశవాలీ అరటి పళ్లు సైజును బట్టి డజను రూ.50 నుంచి రూ.80 వరకు, కొబ్బరికాయలు సైజును బట్టి రూ.20 నుంచి రూ 40 వరకు, చామంతి కిలో రూ.400, గులాబీలు కిలో రూ 450 విక్రయించారు. రెండు అరటాకులు రూ.10, నాలుగు మామిడి కొమ్మలు రూ.10, కలువ పూవు రూ.20, లక్ష్మీ పూవు రూ.10 చొప్పున అమ్మారు. ఎంత ధరలు ఉన్నప్పటికీ శ్రావణ శుక్రవారం పూజలకు మహిళలు వాటిని కొనడానికి వెనుకాడలేదు. పూజా సామగ్రి కొనుగోలుకు వెళ్లిన మహిళలతోపాటు కూరగాయల కోసం వెళ్లిన వినియోగదారులతో ఎంవీపీ రైతుబజార్ ఉదయం, సాయంత్రం వేళల్లో సందడిగా మారింది.

మార్కెట్ కిటకిట..

మద్దిలపాలెం: మద్దిలపాలెం మార్కెట్ గురువారం కిటకిటలాడింది. ఆగస్టు 15 సెలవు కావడంతో మార్కెట్ జనసంచారంతో నిండిపోయింది. వరలక్ష్మీ వ్రతానికి కావాల్సిన సామగ్రి కొనుగోలు చేసుకోవడానికి మహిళలు అధిక సంఖ్యలో మార్కెట్‌కు తరలించారు. రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేసి పూజా సామగ్రి విక్రయాలు చేశారు. పువ్వులు, పండ్లు, కొబ్బరి కాయలు, అరటిపండ్లు, మామిడి కొమ్మలు, పసుపు, కుంకుమ, సుగంధి ద్రవ్యాల స్టాళ్లు రద్దీగా కనిపించాయి. పూజా సామగ్రి, పూలు, పండ్ల ధరలు ఆకాశాన్నంటినా.. వినియోగదారులు కొనుగోలు చేశారు.



మద్దిలపాలెం మార్కెట్‌లో విక్రయిస్తున్న పండ్లు, పువ్వులు